తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్‌కర్నూల్
బుధవారం
17 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# దళిత పొలిటికల్ జేఏసీ ఏర్పాటు

- నాగర్ కర్నూల్ పార్లమెంట్ చైర్మన్‌గా జయశంకర్
- 10 ఏళ్ల పాటు దోచుకున్న దొరల పార్టీలో చేరిన ఆర్ ఎస్పీ
- నామినేషన్ వేయుటకు ఆర్ ఎస్ పి మాదిగలను డబ్బులు అడగడం సిగ్గుచేటు
- దళిత పొలిటికల్ జేఏసీ పార్లమెంట్ చైర్మన్ జయశంకర్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 16 (జనం సాక్షి):**

జిల్లా కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో కార్యాలయం లో ఎస్సీ ఎస్టీ బీసీ దళిత నాయకులు మే 13న జరుగు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, దళిత పొలిటికల్ జేఏసీ కమిటీని ఏర్పాటి ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్‌గా వంగూరి జయశంకర్, గౌరవ సలహాదారులుగా అవుట శ్రీనివాసులు, కోక్ కన్వీనర్లుగా చింత రవి తెలకపల్లి, లక్కీ రాజు నాగర్ కర్నూల్, జెట్టి కిషోర్ కుమార్ నాగర్ కర్నూల్, ములకలపల్లి వెంకటయ్య (ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి) పెద్దకొత్తపల్లి ఎన్నుకోబడ్డారు. నూతనంగా ఏర్పడిన దళిత పొలిటికల్ జేఏసీకి బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ అరవింద్ చారి, బహుజన విముక్తి మోర్చా పార్టీ పార్లమెంటు అభ్యర్థి గడ్డం విజయ్ సైతం మద్దతు తెలిపారు.



# భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి జరుపుకోవాలి

## జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

ప్రజలు శ్రీ రామ నవమి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపు కావాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో కోరారు. ఈ ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడు తూ శ్రీరామనవమి పండగ సందర్భంగా ప్రజ లంతా శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని ఎస్పీ కోరారు. నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 69 చోట్ల కళ్యాణం,రథోత్సవాలు, శోభయాత్రలు చేయు సందర్భంగా జిల్లా పోలీసు అధికారులకు మధ్యాహ్నం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా పోలీసు స్టేషన్ పరిధిలో పూర్తిస్థాయిలో బందో బస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదే శాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బైక్ ర్యాలీ, శోభాయాత్ర నిర్వహించే సమయంలో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రా ఫిక్ డైవర్షన్ చేయాలని అవసరమైన చోట్ల పోలీ స్ పికెట్స్ ఏర్పాటు చేసి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.




# 45 పాఠశాలలకు మహర్దశ

## డి.అంజయ్య మండల విద్యాధికారి

**సదాశివపేట ఏప్రిల్ 16 (జనం సాక్షి):**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో సమావేశం ఏర్పాటు చేసి 45 పాఠశాలలకు 1కోటి 56లక్షల 20వేలతో మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని డి.ఈ రాంకుమార్, ఎంపీడీవో లక్ష్మీ, ఎంఈఓ అంజయ్య, ఏపీఎం నర్సింలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు వెంటనే ప్రారంభించి, పాఠశాల పునః ప్రారంభం జూన్ 12లోగా అన్ని పనులు పూర్తి చేసుకోవాలి అని తెలుపడం జరిగింది. త్రాగునీటి వసతి, మరుగుదొడ్ల మరమ్మతులు విద్యుదీకరణ, భవనం మైనర్ రిపేరులు చేసుకోవాలని తెలపడం జరిగింది. అన్ని వస్తువులు నాణ్యమైనవి ఉపయోగించాలని, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, 45 పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు పరిశీలించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు లక్ష్మయ్య, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల చైర్మన్‌లు సిఆర్పిలు పాల్గొన్నారు.



# బీసీ బిడ్డ శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి

- బీసీలను అవమానిస్తున్న పార్టీలకు ఎంపీ ఎన్నికల్లో గుణపాఠం చెప్తాం
- డీకే అరుణ ఒంటెద్దు పోకడతో బిజెపికి బీసీలు దూరమయ్యారు
- బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో బీసీ బిడ్డలకు జరుగుతున్న అవమానాలను బీసీ సమాజ్ తీవ్రంగా ఖండిస్తున్నదని, త్వరలో జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల నుండి బరిలో ఉన్న ముగ్గురు అభ్యర్థులైన చెల్లా వంశీచందర్ రెడ్డి (కాంగ్రెస్), మన్నె శ్రీనివాస్ రెడ్డి (బి.ఆర్.ఎస్), డీకే అరుణ (బిజెపి) లను ఓడగొట్టి బీసీ అభ్యర్థినీ గెలిపించి పార్లమెంటుకు పంపిస్తామని, బీసీ సమాజ్ నుండి బలమైన బీసీ అభ్యర్థి బరిలో ఉంటున్నట్లు శ్రీనివాస్ సాగర్ వెల్లడించారు.



# పేదల సంక్షేమనికై మోదీ కృషి

## బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్

**టేక్మాల్ ఏప్రిల్ 14 (జనం సాక్షి)**

జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించి మోదీ కి బహుమతిగా ఇద్దామని రాజ్యసభ సభ్యులు,ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. ఆదివారం టేక్మల్‌లో జహీరాబాద్ పార్లమెంట్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం విజయవంతం అయ్యింది.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

- చిట్యాలలో ఉపాధి హామీ పనుల పరిశీలన
- పారేవుల వద్ద గల ఇంటెక్ వెల్‌ను పరిశీలన



**మక్తల్, ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

మక్తల్ మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమాతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ముందుగా మక్తల్ మండలంలోని చిట్యాల గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనికి వచ్చిన వారి పేర్లను మస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. మొత్తం 179 మంది ఉపాధి పనికి వచ్చిన్నట్లు అక్కడి సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కలెక్టర్ పారేవుల వద్ద గల ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. ప్రస్తుత వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇంటెక్ వెల్ వద్ద అదనంగా ఏమైనా మోటార్లు బిగించాల్సిన అవసరం ఉందా అని మిషన్ భగీరథ అధికారులను అడిగారు. స్పందించిన మిషన్ భగీరథ అధికారులు ఇంటెక్ వెల్ వద్ద ఒక మోటారు పని చేస్తుందని, మరో మోటారు బిగుస్తున్నమని, అదనంగా ఇంకో మోటారు అమర్చుతామని కలెక్టరుకు తెలిపారు. అయితే కలెక్టర్ నేరుగా నది అంచుకు వెళ్లి అక్కడ ఉన్న మోటారును, నీటి పంపింగ్ తీరును పరిశీలించారు. నదీ నీటి మట్టం తగ్గితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తర్వాత పారేవుల గేట్ వద్ద గల 10 ఏం ఎల్‌డి ఫిల్టర్ బెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఇంటెక్ వెల్ నుంచి ఫిల్టర్ బెడ్‌కి ఎన్ని ఏం ఎల్ డి నీరు పంపింగ్ అవుతుంది? ఎన్ని ఏం ఎల్ డి నీటిని శుద్ధి చేస్తున్నారని కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులని అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్ వద్ద నీటిని శుద్ధి చేసే ప్రక్రియను కలెక్టర్ ,అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రోజుకి ఎన్ని ఏంఎల్‌డి నీరు శుద్ధి జరుగుతుందని స్వయంగా కలెక్టర్ నీటి శుద్ధి చేసే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మక్తల్ సమీపంలోని అమ్మ రైస్ మిల్లును తనిఖీ చేసి సిఎంఆర్ డెలివరీని వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## వాహన తనిఖీల్లో నగదు పట్టివేత

**కృష్ణ.ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మంగళవారం మండల పరిధిలోని జాతీయ రహదారి 167 రాష్ట్రాల సరిహద్దు కృష్ణ చెక్ పోస్ట్‌లో కర్ణాటక నుండి ఉట్కూర్ కు వెళుతున్న కురువ అంజన్న అనే వ్యక్తితో మొత్తం 86,400/- రూపాయలు పట్టుకోవడం జరిగింది అని ఎస్సై నవీద్ తెలిపారు. పట్టుబడిన అమౌంట్ మొత్తాన్ని రూపాయలు గ్రివియన్ కమిటీకి పంపించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు జిల్లాలో ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ అలాంటివి తీసుకెళ్లే సమయంలో తగు పత్రాలు కలిగి ఉండాలని, లేనియెడల వాటిని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.పోలీసులు, సాయుధ బలగాలు ఉన్నారు.



## బిపి షుగర్ మందులు ఆన్ లైన్ చేయాలి

### ఎన్‌సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజు

**మానవపాడు, ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

జోగులాంబ మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మానవపాడు ఆరోగ్య మందిర్ నందు పనిచేసే ఎంఎల్ హెచ్‌పి స్టాఫ్ మరియు ఏఎన్ఎంలకు ఎన్సిడిపై మంగళవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రిజ్వానా తన్వీర్ ఆధ్వర్యంలో, సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు,విచ్చేసి వచ్చే వారంలో సెంట్రల్ టీం విసిటింగ్ సందర్భంగా ఎన్సిడి పై రివ్యూ తీసుకోవడం జరిగింది అని తెలిపారు.నెలలో జరిగే ఎన్సిడి ఫాలో అప్స్ మరియు మందులు సక్రమంగా పంపిణీ విధానం ఆన్లైన్లో ఎంట్రీ చేసే విధానాన్ని మరియు పేషెంట్లకు ట్రీట్మెంట్ కార్డ్స్ ఇచ్చే విధానంలో సూచనలు సలహాలు తెలియజేస్తూ మరియు ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ఏర్పాటు చేస్తున్నారా లేదా అనే దిశగా అందరిని అడిగి తెలుసుకున్నారు. త్వరలో వీరికి ఎన్సీడీ నందు అందరికీ అబ్బా కార్డ్స్ లింక్ చేయాలని తెలిపారు. బీపీ షుగర్ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్బుద్, సత్యనారాయణ, హెలెన్, చంద్రన్న, సంధ్య రాణి, తిరుమలరావు ఏంఎల్‌హెచ్ పిఎస్, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సీతారాముల కళ్యాణం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల 17న సీతారాముల కళ్యాణం ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వాహకులు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయాలను ముస్తాబు చేశారు.మండలంలోని అపి రెడ్డి పల్లి రామకొండపై రాములోరి ఆలయంలో కళ్యాణోత్సవం కోసం ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఉదయం మాజీ సర్పంచ్ ప్రభావతి సుబాన్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు రామ కొండపైకి ఊరేగింపుగా తీసుకెళతారు. ప్రత్యేక పూజలు నిర్వహించి 11 గంటల నుంచి 12.30 గంటల వరకు అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహిస్తారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.అలాగే పట్టణంలోని రామాలయంలో మూల హనుమాన్ దేవాలయంలో ఈ సారి సీతారాముల కళ్యాణం ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.సీతారాముల కళ్యాణం చూసి తరించాలని నిర్వాహకులు భక్తులను కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### వాకిటి శ్రీహరికి మంత్రి పదవి హామీపై హర్షం వ్యక్తం

**మక్తల్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

మక్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం ఉదయం పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే , ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరికి ఆగస్టు 15 వతేదీలోగా మంత్రి పదవి రాబోతుందని చెప్పడంతో మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా అందరూ ఆనందం వెల్లిబుచ్చుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే ఏకైక ముదిరాజ్ ఎమ్మెల్యే, జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో అండదండగా నిలిచారని, త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ముదిరాజులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని రేవంత్ రెడ్డి కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున మెదక్ నుంచి నీలం మధు ముదిరాజ్ బరిలో ఉన్నారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ముదిరాజులకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని, దీంతో ముదిరాజులు పెద్ద మొత్తంలో అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి భరోసా ఇస్తుందని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏ కు మార్చే ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి లభిస్తే ఎక్కువ స్థాయిలో నిధులు రాబట్టుకొని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ముదిరాజులతోపాటు ఇతర అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. వాకిటి శ్రీహరికి మంత్రి పదవి కోసం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్న పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డికి నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు బి.గణేష్ కుమార్, రాజప్ప గౌడ్, కట్ట సురేష్ కుమార్ గుప్తా, ఏ. రవికుమార్, మందుల నరేందర్, గొల్లపల్లి నారాయణ, కట్ట వెంకటేష్ ,బోయ



వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మన్న, వాకిటి శ్యామ్ ,పసుల రంజిత్ రెడ్డి ,నూరుద్దీన్, శాలం, శంషాద్దీన్, గు%శి%తలి శివకుమార్, మంజూరు ఇలాహి, నరసింహులు గౌడ్, కల్లూరి గోవర్ధన్, రవికుమార్, నాగరాజ్, అసమద్దీన్, ఫయాజ్, మిస్కిన్ నాగరాజు, చందాపురం నరసింహులు, లక్ష్మన్న, రాములు, లక్ష్మన్న, బోయ నరసింహ, సాదిక్, పెద్దింటి మల్లేష్, నరసింహ, సురేష్, వెంకటేష్, శ్రీ యల్, గొల్లపల్లి సూర్యకుమార్, నరేష్, అఫ్రోజ్, పంచలింగాల నాగేష్, హోటల్ నయీమ్ ,ఆత్మూరు వెంకట్ రెడ్డి, వడ్డే బాలరాజ్, దీపక్, మాల కట్లే రాములు, శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన అనుగొండ మాజీ సర్పంచ్ గడ్డం రమేశ్

**మక్తల్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**



మక్తల్ మండలం అనుగొండ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గడ్డం రమేశ్ బీజేపీ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గడ్డం రమేశ్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని గడ్డం రమేశ్ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా గడ్డం రమేశ్ మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాలు సర్పంచ్‌గా ఉన్నా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండటంతో తమకు సహకరించలేదని, ఏళ్ల తరబడి పునరావాస కోసం కోరినా స్థానిక మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గతంలో పట్టించుకోలేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో తీసుకున్న చర్యలు తప్ప, బీఆర్ఎస్ హయాంలో గత పదేళ్లలో అడుగులు ముందుకు పడలేదని అన్నారు. తిరిగి కాంగ్రెస్ అధికారంలో రావడంతో పునరావాసం సంబంధించి చర్యలు చేపడతారని నమ్మకం ఉందని, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చర్యలు తీసుకోవాలని కోరామని, ఆయన భరోసా ఇచ్చినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి విజయానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన పట్టాలుపై తహసిల్దార్ సమీక్ష

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**



మండల పరిధిలోని నాగరాల పునరావాస కేంద్రాన్ని లబ్ధిదారులకు ఇంఢ్ల పట్టాలు కొన్ని మిగిలి ఉన్న ప్లాట్లను ఆక్రమణపై మంగళవారం నాడు తసిల్దార్ మురళి గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మురళి గౌడ్ మాట్లాడుతూ పునరావాస కేంద్రంలో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లను పరిశీలించారు. లబ్ధిదారులకు కేటాయించి మిగిలిన ప్లాట్లను ఆక్రమణకు గురికాకుండా చూసుకోవాలని తాసిల్దార్ పంచాయతీ కార్యదర్శి మణి గౌడ్ కు సూచించారు. ప్రభుత్వ ప్లాట్లను ఆక్రమించుకున్న నలుగురికి తహసిల్దార్ మురళి గౌడ్ నోటీసులను ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ప్రభుత్వం నుండి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ మురళి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాధాకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డ శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి

మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట సభలో ప్రసంగిస్తూ రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లు గెలిస్తే ముదిరాజ్ బిడ్డను ఆగస్టులో మంత్రిని చేస్తానన్నారు . బీసీలకు మంత్రి పదవి ఇవ్వాలంటే షరతులు పెట్టడం విడ్డూరంగా ఉందని, కనీసం పార్టీ సభ్యత్వం లేని మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి పార్టీలో చేరిన మొదటి రోజే క్యాబినెట్ హోదా కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో రెడ్డిలకు ఒక న్యాయం బీసీలకు ఒక న్యాయమా అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజంగా బీసీల పట్ల ప్రేమ ఉంటే ముదిరాజ్‌లపై అభిమానం ఉంటే తక్షణమే బీసీ ఎమ్మెల్యే అయిన శ్రీహరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలోనే బీసీల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తూ , వారిని ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నారని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీలో కూడా బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ఒంటెద్దు పోకడలతోనే బిజెపికి బీసీలు దూరమయ్యారని పార్టీలో బీసీలకు కనీసం గౌరవం లేకుండా పోయిందని , గౌరవం లేని చోట బీసీలు ఉండరని, అందుకే బీసీలు బిజెపికి రాజీనామాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గద్వాల తరహా రాజకీయాలు మహబూబ్ నగర్ పార్లమెంట్లో చెల్లవని, ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్న 65% బీసీ జనాభా దృష్టిలో మీరు బీసీల వ్యతిరేకిగా ముద్ర వేసుకున్నారని ఆయన అన్నారు. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఒకే సామాజిక వర్గం వారు కాబట్టి ఈ ఎన్నికల్లో బీసీ సమాజ్ ప్రత్యేక ప్రణాళికతో 'మన ఓటు మనమే వేసుకుందాం 'అనే నినాదంతో ముందుకు వెళ్తూ ఈసారి ముగ్గురి ఓటమే ధ్యేయంగా ముందుకెళుతూ బీసీ అభ్యర్థిని పార్లమెంటు పంపే విధంగా ఏడు నియోజకవర్గ కేంద్రాల్లో సమావేశాలు, సభలతో బీసీలందరిని చైతన్య పరుస్తూ, ఐక్యమత్యంతో ముందుకెళ్లి బీసీ బిడ్డను పార్లమెంటుకు పంపే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, గోపాల్ ముదిరాజ్, రమేష్ యాదవ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రారం సత్యం, బీసీ సమాజ్ దేవరకద్ర కన్వీనర్ బి. శేఖర్ పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు రోజు కూలీ పెంచాలి

### అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**మఖ్తల్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల కు రోజు కూలీ పెంచి 600 రూ ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఏ. సలీమ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉట్కూర్ మండల కేంద్రంలోని ఊట్కూరు పెద్ద చెరువులో ఒండ్రు మట్టి తవ్వకం చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఏ. సలీమ్ జిల్లా ఉపాధ్యక్షులు వై. చెన్నప్ప సహాయ కార్యదర్శి కనకరాయుడు అక్కడి వెళ్లి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సలీమ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని పెద్దచెరువులో సుమారు రోజు 250 మంది ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు లేవు. ఉపాధి హామీ అధికారులు మండల, జిల్లా స్థాయి అధికారులు త్రాగునీటి సౌకర్యం కల్పించకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని అన్నారు. వారికి పాకెట్లు, మెడికల్ కిట్లు, టెంట్లు, అందుబాటు లో ఉంచాలని కోరారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కోపులు తవ్వి మట్టిని తీసి ట్రాక్టర్ లోడింగ్ వేస్తున్నారు. నాలుగు వారాలుగా ఇదే పనిని నిరాటకంగా చేస్తున్నారు. ఒక వారం పనిచేసిన దానికి కూలి చెల్లించారని అందులో 80, వంద రూపాయలు వరకు కూలి పడింద ని కూలీలు తెలిపారు. కూలి చెల్లింపులో అనేక అవరోధాలు ఎదురవుతున్నాయని సరళతరం చేయాలన్నారు. ప్రతి వారం చెల్లింపులు అయ్యే విధంగా విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేటీలు సీనియర్ మేటి భీమశంకర్ గౌడు, బసిరెడ్డి, సుధాకర్, అనిల్ అనంతరెడ్డి పాల్గొన్నారు.

## పభుత్వ సివిల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**మక్తల్, ఏప్రిల్ 16 (జనంసాక్షి)**



మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమా తో కలిసి తనికి నిర్వహించారు. ఆస్పత్రి వైద్య సిబ్బందితో అరగంట పాటు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మక్తల్ సివిల్ ఆస్పత్రిలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని సూచించారు. కొత్తగా వచ్చిన స్టాఫ్ నర్సులలో నెలకు ఐదు మందిని నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి శిక్షణ ఇప్పించాలని జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రంజిత్ కుమార్ ను ఆదేశించారు. అలాగే మక్తల్ ఆస్పత్రిలో కొత్తగా చేరిన నర్సులను సిఫ్ట్‌ల వారిగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి శిక్షణ ఇప్పించాలన్నారు. మక్తల్ సివిల్ ఆస్పత్రిలో ఎంతమంది వైద్యులు ఉన్నారని, ఇంకెంతమంది వైద్యుల అవసరమో చెప్పాలని జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్‌కు సూచించారు. మక్తల్ సివిల్బిహాస్పిటల్ లో రోజుకు ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని? ప్రైవేట్ ఆస్పత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు ,గర్భిణీల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని అక్కడి నర్సులకు కలెక్టర్ సూచించారు. మక్తల్ ఆస్పత్రిలో అనస్తేషియాను అందుబాటులో ఉండేందుకు తాను ప్రయత్నిస్తానని కలెక్టర్ తెలిపారు. మక్తల్ ఆస్పత్రిలో ఉన్న ఆప్తమాలజిస్ట్ ను డిప్యూటేషన్ పై నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చి ఆర్ బి ఎస్ కే ద్వారా విద్యార్థులకు వైద్య సేవలు అందేలా చూస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ డిడి నమోదును పటిష్టంగా చేయాలని చెప్పారు. ఆస్పత్రిలో ఒక హెడ్ నర్స్ ను నియమించి, ఈడిడి నమోదును ట్రాక్ చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి వైద్య సిబ్బంది విన్నవించిన విద్యుత్ కనెక్షన్లు, తాగునీటి సమస్య ను తీర్చేందుకు అవసరమైన ప్రతిపాదన సిద్ధం చేసి తనకు పంపించాలన్నారు. మక్తల్ ఆస్పత్రిలో ఏవైనా మందుల కొరత ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. మక్తల్ ఆస్పత్రికి అవసరమైన అనస్థీషియా, ఇతర వైద్యులను నియమించేందుకు ప్రయత్నిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి, డి సి హెచ్ ఎస్ రంజిత్ కుమార్, మక్తల్ ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ రాజన్న, గైనకాలజిస్ట్ డాక్టర్ పార్వతి, డాక్టర్ వినూత, కంటి కంటి వైద్య నిపుణులు డాక్టర్ శిల్ప, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, డాక్టర్ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**



**శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గతంలో ఎస్సీ కాలనీవాసులకు మరియు గ్రామ ప్రజలందరికీ 91 సర్వే నెంబర్లు 129 ప్లాట్లు కేటాయించి పట్టాలు పంచడం జరిగింది. ఇప్పటివరకు కూడా అక్క ల్యాండ్ లేఔట్ ఏర్పాటు కాలేదు ఇప్పటికైనా లేఔట్ ప్రభుత్వ అధికారులు స్పందించి ఆ ల్యాండ్ సదులు చేసి లేఔట్ ఏర్పాటు చేసి లబ్ధిదారులకు నాట్లు అందజేయాలని శ్రీరంగాపురం మండల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో తాసిల్దార్ మురళి గౌడ్‌కి వినతిపత్రం అందజేశారు.**

## భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి పండగ జరుపుకోవాలి

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఆర్గనైజర్స్ ముందుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని, ముందస్తు ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడి పండగను శాంతియుతంగా జరుపుకునే విధంగా చూడాలని ఎస్పీ తెలిపారు. ప్రజలంతా భక్తి శ్రద్ధలతో కులమతాలకు అతీతంగా సామరస్యంగా తమ పండుగలు జరుపుకోవాలని ఎస్పీ కోరారు. సామాజిక మాధ్యమాల్లో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టరాదని సోషల్ మీడియాపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

## దళిత పొలిటికల్ జేఏసీ ఏర్పాటు

అనంతరం చైర్మన్ వంగూరి జయశంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మారుస్తామని పలికిన పార్టీలను భూస్థాపితం చేస్తామని, దళితుల అభ్యున్నతికి పెద్దపీట వేసే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని, ఎస్సీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించకుండా నిజమైన నిరుద్యోగ దళితుల అభివృద్ధికి సక్రమంగా ఖర్చు పెట్టే పార్టీలకే మద్దతునిస్తామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి బీఎస్పీ భావజాలాన్ని మోస్తూ, దళితుల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ప్రగాల్బాలు పలికిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేడు స్వార్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని దొరల కాల్లభేరాలకు సాగిలబడ్డారని ఎద్దేవ చేశారు. రాష్ట్రాన్ని 10 ఏళ్ల పాటు దోచుకున్న దొరల పార్టీలో డబ్బు లేదన్నట్లు, బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేయుటకు దళితులను డబ్బులు ఇవ్వమని యాచించడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ రకంగా కూడా మోసం చేయుటకు దళితులను తప్పుదోవ పట్టించి మోసం చేయుటకు సిద్ధపడ్డారని ఈ సందర్భంగా విమర్శించారు. రాష్ట్రంలో ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేసే పార్టీలకు, దళితులు దళిత మహిళల పైన జరుగుతున్న దాడులను అరికట్టి కఠిన శిక్షలు విధించి చట్టాలను అమలు చేసి ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచే పార్టీలకు తమ మద్దతు ఉంటుందని నిర్ణయాన్ని త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈనెల 20న ఏడు నియోజకవర్గాల ఇంచార్జిల సమావేశం ఉంటుందని తెలియజేశారు.

## పేదల సంక్షేమనికై మోదీ కృషి

ఈ సమావేశం బూత్ స్థాయి కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఈ సమావేశం కు రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, ఎమ్మెల్యే రమణారెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ గంగారెడ్డి, బిజెపిసంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రేమేందర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అరుణ తార ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ..బీబీ పాటిల్ తన జీవితంను ప్రజల కే అంకితం చేశారని,ఈ పదేళ్లలో పాటిల్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంను అభివృద్ధి చేశారని తెలిపారు.ప్రధాన మంత్రి సంకల్ప పత్రం విడుదల చేశారని, దేశంలో పదేళ్లు అద్భుతలు చేశామని, పేదల సంక్షేమం కోసం కృషి చేసినట్లు తెలిపారు. చట్ట సభల్లో 33 శాతం మహిళ లకు రిజర్వేషన్లు కల్పించామని, నల్ల ధనాన్ని వెలికి తీసి, ఉగ్రవాదం, తీవ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు.యూనిఫామ్ సివిల్ కోడ్ ను అమలు చేస్తామని,మోడీ సంకల్ప పత్రం ప్రజల అకాంక్షల మేరకే రూపొందించామని వెల్లడించారు. మోదీ ప్రభుత్వంలో 34 లక్షల కోట్లు పేదల బ్యాంక్ ఖాతా ల్లోకి వచ్చాయి అని తెలిపారు. మోడీ ప్రభుత్వం అంటే అవినీతి రహిత ప్రభుత్వం అని అన్నారు. 4 కోట్ల మంది పేదలకుకి ఇండ్లు కట్టించారు. యూపీలో యోగి నాయకత్వంలో జనారంజక పాలన కొనసాగుతోంది అని తెలిపారు. లక్ష ఇండ్లు హైదరాబాద్‌లో కట్టిస్థానని కెసిఆర్ మోసం చేశారు. కోట శ్రీనివాస్ ను మించి హాస్యాన్ని పండిస్తారని, కెసిఆర్ మాయల పకీర్ అని పేర్కొన్నారు.ు.



## గురువలింగం పల్లి పాఠశాలను సందర్శించిన ఎంఈఓ వెంకటయ్య

**మక్తల్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

మాగనూర్ మండలంలోని యంపిపియస్ పాఠశాలను మండల విద్యాధికారి వెంకటయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు వారానికి మూడు గుడ్లు పెట్టాలని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి రావడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్ రాం, సి ఆర్పీ ఎల్లగౌడ్, వీవీ శివాజీ, ఏఏపిసి ఛైర్మన్ వి.లక్ష్మీ పాల్గొన్నారు.



## తాటికుంటలో ధ్వజ స్తంభ ప్రతిష్టాపనలు

**మల్దకల్, ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ, విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిష్టా కార్యక్రమానికి సహస్రాధిక 1039 ప్రతిష్టాపన చారి రమేష్ ఆచారి,ప్రాణేష్, శ్రీధర్ ఆచారి,శ్రావణ్, హర్ష ఆధ్వర్యంలో ప్రతిష్టాపన పూజలు,దేవత ఆహ్వానం, గణపతి పూజ,హెూమాలు కార్యక్రమాలు జరిగాయి.శ్రీ సీతారామచంద్ర ఆలయం ధ్వజస్తంభ ప్రతిష్ట,లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట,శివుడు కుమారస్వామి వినాయకుడు విగ్రహాల పున ప్రతిష్ట,పెద్దమ్మ దేవర ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించనున్నారు. బుధవారం తెల్లవారుజామున ధ్వజస్తంభ,విగ్రహ ప్రతిష్టాపన అనంతరం శ్రీరామనవమి వేడుకలలో శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవం అంగరంగ వైభవముగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రచారకమిటీ కన్వీనర్‌ని కలిసిన జాయింట్ కన్వీనర్

**మక్తల్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**



మాజీ పార్లమెంట్ సభ్యుడు, టీపీసీసీ ప్రచారకమిటీ కన్వీనర్ మధూ యాష్కీ గౌడ్ అమ్మ నిన్న హైదరాబాద్ లోని హయత్నగర్‌లోని వారి ఇంటి దగ్గర మరణించిన విషయాన్ని తెలుసుకొన్న టీపీసీసీ ప్రచారకమిటీ జాయింట్ కన్వీనర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి మధూ యాష్కీ గౌడ్ ఇంటికి వెళ్లి వాళ్ళ మాతృమూర్తికి శ్రద్ధాంజలి ఘటించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మల్లు రవి

**రోడ్ షోలో మాట్లాడుతున్న సంపత్, సరిత**

**భారీ స్వాగతం పలికిన మండల ప్రజలు**

**మానవపాడు, ఏప్రిల్ 16 (జనం సాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం. మానవపాడు గ్రామం నుండి అమరవాయి వరకు రోడ్ షో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్, జిల్లా జడ్పీ చైర్పర్సన్ సరిత, మాజీ పార్లమెంటు సభ్యుడు ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరందరూ మంగళవారం రోడ్ షోలో మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే నేషనల్ రోడ్స్, ఆగిపోయిన ప్రాజెక్ట్స్, రైతుల కష్టాలు తెలుసుకున్న పాలకుడిగా కాకుండా మీకు నచ్చిన ప్రజా సేవకుడిగా పని చేస్తూ మీ అందరికీ అందుబాటులో ఉంటా అని హామీ ఇచ్చిన ఎంపీ అభ్యర్థి మల్లు రవి, ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో పోటీ చేసే బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాకు పోటీయే కాదన్నారు. వారిపేర్లు కూడా చెప్పి మీకు పరిచయం చేయడం నాకు ఇష్టం లేదని రోడ్షోలో ప్రసంగించారు. జిల్లా, రాష్ట్రంలో అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఎంపీ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ సరిత మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు, డిసిసి జిల్లా కార్యదర్శి ఎండి సిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, భరత్ రెడ్డి, యు వెంకటన్న, టెంపుల్ మద్దిలేటి,యు మల్లేష్,శేఖర్, పుండుకుర శీను, వి రామకృష్ణ, సుధన్న, మండల యువ నాయకుడు పరమేష్ నాయుడు,రాఘవ రెడ్డి, వెంకట్రాముడు, శ్రీను, వివిధ గ్రామాల నుంచి మండలాల అధ్యక్షులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, వివిధ శాఖల మాజీ చైర్మన్లు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమత్తు పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 16 (జనం సాక్షి)**




అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తు పనులను వేగవంతం చేసి జూన్ మొదటి వారంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బియం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులతో మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జిల్లాలో గుర్తించబడిన 460 ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోనే విధంగా చేపట్టవలసిన సుందరీకరణ పనులను వెంటనే చేపట్టి జూన్ మొదటి వారంలో పూర్తి చేయాలని అన్నారు. ఇందులో 160 పాఠశాలలు మన ఊరు మనబడి క్రింద చేపట్టాల్సిన పనులు కూడా ఉన్నాయని, ఇట్టి పనులను కూడా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే అవసరమైన పనులను కూడా గ్రౌండింగ్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల మరమ్మతులు, మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ లాంటి మౌలిక వసతుల పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. పూర్తి చేసిన పనులకు అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి పనులన్నింటినీ నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్‌డిఓ నర్సింగరావు, పంచాయతీరాజ్ ఈ ఈ విజయ్ కుమార్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులు, ఏపీఓలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని అభినందించిన తహసీల్దార్ శ్రీమతి వరలక్ష్మి

**వీపనగండ్ల ఏప్రిల్ 16 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద త్రాగునీరు సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిపోవడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్ గ్రామ పారిశుద్ధ్య కార్మికుల చేత మరమ్మతులు చేయిస్తుండగా ఆకస్మికంగా గ్రామ తహసిల్దార్ గ్రామ ప్రత్యేక అధికారి శ్రీమతి వరలక్ష్మి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీమతి వరలక్ష్మి మాట్లాడుతూ... పైప్ లైన్ లీకేజీ అయిన వెంటనే మరమ్మతులు చేయించడం చాలా అభినందనీయమని వారిని అభినందించారు. గ్రామప్రజలకు త్రాగునీరుకు ఎలాంటి కొరత రాకుండా చూసుకోవాలని తెలిపారు. వేసవికాలంలో ఎక్కడైనా పైప్ లైన్ లీకేజీ అయినచో వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు తాగునీరు అందించాలని తెలిపారు. ప్రజలు తమ అవసరం మేరకు త్రాగునీరు వాడుకోవాలని అదేవిధంగా త్రాగునీరుని వృధా చేయవద్దని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి నీటి సరఫరా చేసే జంగం శివరాజు మరియు గ్రామ పారిశుద్ధ్య కార్మికులు వెంకటయ్య, రాముడు, గంగయ్య, పరశురాముడు, సుంకులమ్మ, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు సెంటర్‌ను పరిశీలించిన డిఆర్డిఏ పీడీ జయదేవ్ ఆర్య

**కోహెడ ఏప్రిల్ 16 (జనం సాక్షి):**

మండలంలోని నాగసముద్రాల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రంను డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు ప్రారంభించి పూర్తిచేయాలని ఆదేశించారు. రైతులకు సెంటర్ వద్ద మంచి నీటి సౌకర్యం, ఉండేందుకు నీడ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం తిరుపతి, గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్, కారోబార్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, సిఏ చిట్యాల భాగ్యశ్రీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణం బ్రహ్మోత్సవాలు

**- బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం**

**దౌల్తాబాద్ ఏప్రిల్ 16(జనం సాక్షి)**

భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది. శ్రీరామ నవమి సందర్భంగా ఇందుప్రియాల్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బ్రహ్మోత్సవాల్లో వివిధ మండలాల నుండి అత్యధికంగా భక్తులు వస్తుండడంతో ఇందుప్రియాల్ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది ఇందులో భాగంగా నిత్య పూజలతో పాటు ఈ రోజు ఉదయం 11 గంటలకు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోత్సవలతో భక్తుల జయ జయ ధ్వనుల మధ్య స్వామి వారి కల్యాణ మహోత్సవం ఉంటుందని ఆలయకమిటి నిర్వాహకులు తెలిపారు. ఏప్రిల్ 21న బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి రథోత్సవ కార్యక్రమం గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. రేపటి



నుంచి ఏప్రిల్ 22 వరకు జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు హాజరై భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని దేవాలయం ముందు చలువ పందిళ్లు. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు తెలిపారు. ఇందుప్రియాల్ తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారి కల్యాణం రథోత్సవం తిలకించి విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నాం**

**ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ అన్నారెడ్డిగారి సుభాష్ రెడ్డి**

ఇందుప్రియాల్ గ్రామంలో నేటి నుండి 22 వరకు నిర్వహించే సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరై భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాగునీటి సౌకర్యం,చలువ పందిళ్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశామని బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం భక్తుల జయ జయ దానుల మధ్య శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ ధర్మకర్త సుభాష్ రెడ్డి అన్నారు.



# జమాతే ఇస్లామి హిందూ ఆధ్వర్యంలో ఈద్ మీలాప్ కార్యక్రమం




**సదాశివపేట ఏప్రిల్ 16 జనం సాక్షి :**

జమాతే ఇస్లామి హిందూ సదాశిపేట వారి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు అశ్వక్ హుస్సేన్ అధ్యక్షతన స్థానిక ఎస్ఏ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం నాడు సాయంత్రం ఈద్ మీ లాబ్ కార్యక్రమ వేడుకల సభ అబ్దుల్ రషీద్ ఖురాన్ పారాయణంతో సభ ప్రారంభించడం జరిగింది. ఖురాన్ తెలుగు అనువాదం జహీరుద్దీన్ పట్టణం చేయగా తొలి పలుకు జిల్లా అధ్యక్షులు జమాతే ఇస్లామీ ఇందు సంగారెడ్డి సాహెద్ మహినుద్దీన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగు వక్త అమీనుద్దీన్ ప్రసంగిస్తూ రంజాన్ నెల ప్రాముఖ్యతను రోజు ఉపవాస దీక్షలను గురించి ప్రసంగిస్తూ ప్రపంచంలోనే ప్రతి ముస్లిం ఎక్కడ ఉన్న రంజాన్ మాసంలో కఠోర దీక్షతో 30 రోజులు ఉపవాసం ఉండి రాత్రి సమయంలో మసీదులలో తరలి వెళ్లి నమాజ్ చేస్తూ ఖురాన్ పారాయణం చేస్తారు. లైలా తుకా దు రాత్రి జాగరణ చేస్తూ అల్లాహులను గ్రహం కోసం మేలుకొంటారు ప్రతి ముస్లిం ఈ నెలలో ఎక్కువగా దానధర్మాలు చేస్తారు. తాము సంపా దించుకున్న దాచుకున్న సొమ్ములో నుండి రెండున్నర శాతం డబ్బులు బీదవారికి వితంతు వులకు అనాధలకు చెల్లించి దయాగుణాన్ని అల్లా ప్రసన్నతను కొని ఆడుతారు ఇదిగా వెళ్లి ఈదు నమాజ్ చేసి ప్రతి ఒక్కరికి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరికి ఒకరు ఆ లింగనం చేసుకొని పండుగ జరుపుకుంటారు అని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీద్ ముబాసిక్ జాఫర్ మాట్లాడుతూ హిందూ ముస్లిం ఐక్యతను తెలపడానికి ఇట్టి ఈద్ మీ లాబ్ కార్యక్రమాలు జమాలి ఇస్లామీ హిందూ యావత్ దేశమంతటా నిర్వహిస్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలలో ఒక మంచి సందేశం చెందుతుందని తెలిపారు ఒకరి పండుగలలో ఇంకొకరు పాలు పంచుకోవడం ద్వారా సోదరీ భావం ప్రేమ ఆప్యాయత ఒకరిపై ఒకరు నమ్మకం సానుభూతి కలిగి ఈర్ష అసూయ అహంకారం ఉద్వేశం దూరం అవుతాయని తెలిపారు అప్పుడే మనం మన ఊరు మన దేశం అభివృద్ధి జరిగి శాంతి స్థాపన దేశంలో జరుగుతుందని తమ ప్రసంగంలో ప్రసంగిం చారు. ఈ ఈద్ ముబారక్ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ సంఘసంస్కర్త పులిమామిడి రాజు బోడపల్లి రవి తెలంగాణ జేఏసీ కన్వీనర్ శంకరప్ప సి ఎస్ ఐ చర్చి పాస్టర్ గిరి ప్రసాద్ ముగ్ధం హాలీ సరిపోద్ది నిజాముద్దీన్ అబ్దుల్ నయోబ్ జమాబు కార్యకర్తలు పట్టణ కౌన్సిలర్లు రాజకీయ ప్రముఖులు అధిక సంఖ్యలో హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడపల్లి రవి ఉపాధ్యాయులు సమాజానికి తన వంతు సహాయం లక్ష రూపాయలు కమిటీ సభ్యులకు ఇవ్వడం జరిగింది.

## ఇంటింటి ప్రచారం చేసిన బిజెపి నాయకులు

**టేక్మాల్ ఏప్రిల్ 16 జనం సాక్షి**

టేక్మాల్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేసిన బిజెపి నాయకులు. బిబి పాటిల్ గెలుపే లక్ష్యంగా మండల వ్యాప్తంగా గ్రామలలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలుపుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ గుప్తా, రాజు,సిద్దిరాములు, రాములు, పవన్ కుమార్, దుర్గ ప్రసాద్, నాగరాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





# రైతు నేస్తంపై వీడియో కాన్ఫరెన్స్ వీక్షించిన అధికారులు

**మల్దకల్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్,దృశ్యశ్రవణ విధానం ద్వారా అవగాహన కార్యక్రమం లోభాగంగా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు కలిగిన రైతు వేదికల నుండి రైతులకు నేరుగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కార్యక్రమం జరిగింది.నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెంపొందించే విధానంపై ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఉమారెడ్డి అసోసియేట్ డైరెక్టర్ రీసెర్చ్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెంపొందించే విధానంపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాయం ఎలక్ట్రానిక్ వింగ్ వారు వారు రూపొందించిన వీడియోలు ప్రదర్శించారు.అనంతరం నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెంపొందించే విధానంపై భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన రైతు శ్రీ హరికృష్ణ తన అనుభవాలను ఇతర రైతులకు వివరించారు. వరి పంట కోతనంతరం వరి కొయ్య లను కాల్చి వేయకుండా భూమిలో కలియ దున్నడం వల్ల కలిగేటువంటి లాభాలను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ వింగ్ వారు రూపొందించిన వీడియోను ప్రసారం చేశారు.వరి కొయ్యలను భూమిలో కలియ దుండడం వల్ల కలిగే లాభాలనుసింగారం హనుమకొండ జిల్లాకు చెందిన రైతు దేవేందర్ రెడ్డి తన స్వీయ అనుభవాలను రైతులకు వివరించారు. రైతులకు శాస్త్రవేత్తలకు పైన పేర్కొన్నటువంటి అంశాలపై ముఖాముఖి చర్చ సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమ మల్దకల్ రైతువేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏఓ రాజశేఖర్, ఏఈఓలు, రైతులు వీక్షించారు.

## వడదెబ్బతో మృతి చెందిన శంకరయ్యకు నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కోహెడ ఏప్రిల్ 16:జనంసాక్షి :**




మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వార్డు సభ్యులు చిట్యాల లక్ష్మి భర్త చిట్యాల శంకరయ్య (పట్నం శంకరయ్య) వడదెబ్బతో అకాల మరణం చెందడంతో శంకరయ్య పార్థివ దేహానికి కోహెడ మండల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ జెడ్పీటీసీ బండి పల్లి నారాయణ, కొహెడ మాజీ సర్పంచ్ గౌరిట్యాల లక్ష్మణ్, సీసీ పల్లి మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు చింత కింది శంకర్, కొహెడ గ్రామ శాఖ అధ్యక్షులు ముంజ తిరుపతి,మండల నాయకులు గాజుల రవీందర్, మైనార్టీ సెల్ నాయకులు ఎండీ అంకుస్, నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస్, కొమ్ముల కనుకరెడ్డి,కూరెళ్ల గ్రామశాఖ అధ్యక్షులు బండారి రవీందర్, దొంగల సంజీవ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రజినీ కాంత్ రెడ్డీ, యాటెల్లి రాజు, అమరేందర్ రెడ్డీ, శ్రీరాముల పల్లి వెంకన్న, రాజు, మహేందర్, మ్యాకల కొమురయ్య, తదితరులు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అలాగే వారి కుటుంబాన్ని మనో ధైర్యంగా ఉండాలని కురెళ్ళ గ్రామం లో ఒక మంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని వారి కుటుంబానికీ కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు అండగా వుంటుంది అని మనో ధైర్యం కోల్పోవద్దు అని అన్నారు.

# రావి ఆకుపై జైశ్రీరామ్

**తూప్రాన్ ఏప్రిల్ 16 (జనం సాక్షి) :**

శ్రీ రామ నవమి సందర్భంగా అశ్వర్థ ( రావి ) పత్రం పైన శ్రీరామ చంద్ర భగవానుని ఆకారాన్ని మనోహరాబాద్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న చిత్రలేఖను ఉపాధ్యాయుడు బ్రహ్మాచారి ఆకుపై చెక్కి శ్రీరామునిపై గల భక్తిని చాటుకున్నాడు. రావి ఆకుపై శ్రీరాముని రూపం చెక్కి తన భక్తిని చాటుకుంటూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపి నారు ఆ భగవంతుణ్ణి కృపా కటాక్షములు ఉండాలని మనోహరాబాద్ ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు బ్రహ్మాచారి కోరుకుంటున్నారు. శ్రీరామచంద్రుడు అందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని రాముని కోరుకుంటున్నట్లు తెలిపారు.





# ప్రజా ఆశీర్వాద సభకు బయలు దేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**చిలప్ చేడ్ ఏప్రిల్ 16 (జనం సాక్షి):**

చలో ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ కార్యకర్తలు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పిలుపు మేరకు చిలప్ చేడ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని చిట్కూల్, చండూరు, గౌతపూర్, శిలాంపల్లి, సోమక్కపేట్, ఫైజాబాద్, బండ పోతుగల్, అజ్జమర్రి, గంగారం, జగ్గంపేట, గ్రామాలలోని ప్రజలు కెసిఆర్ పిలుపు మేరకు జహీరాబాద్ మెదక్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కెసిఆర్ పిలుపు మేరకు చలో ప్రజా ఆశీర్వాద సభ సుల్తాన్పూర్ కు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అజ్జమర్రి గ్రామ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీటీసీ మల్లయ్య నాయకులు గాదే యాదయ్య, బాల్ రాజ్,యాద గౌడ్, సత్యం, పోచయ్య,వీరస్వామి, పోచయ్య, కృష్ణ, శ్రీశైలం, రాజు,పార్టీ కార్యకర్తలు భారీగా తరలినారు

# ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు

**అల్లాదుర్గం ఏప్రిల్ 16 జనంసాక్షి**

మండల పరిధిలోని లోని.రాంపూర్‌లో పెద్దమ్మతల్లికి బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బారి సంఖ్యలో పాల్గొన్నారు. పెద్దమ్మ తల్లి నీ దర్శించుకున్న త్రిషా రాంపూర్ లో వెలిసిన శ్రీ పెద్దమ్మ అమ్మవారిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిషా మణికంఠ దంపతులు దర్శించుకుని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు శేషా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, నాయకులు సంగమేశ్వర్, బాలకిషన్ ,ప్రభు ,యాదయ్య, పాపయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా గెలుపే లక్ష్యంగా బంజారా, ఆదివాసి యాత్ర

## బంజారా, ఆదివాసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లింగం నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా జిల్లా బంజారా ఆదివాసి గిరిజన యాత్ర మంగళవారం హన్వాడ మండలంలో అయితకుంట తండా, అయోధ్య నగర్ తండాలలో జరిగింది. ఈ సందర్భ ంగా బంజారా, ఆదివాసి జిల్లా కాంగ్రెస్ వైస్ చైర్మ న్ లింగం నాయక్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బంజారా ఆదివాసి లను కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులకు ఇందిరమ్మ



ఇండ్లు , భూమి లేని వారికి ప్రభుత్వ భూములు , వృద్ధులకు పెన్షన్లు , తాండాలకు రోడ్లు , విద్యుత్ సౌకర్యం కల్పించాలని , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమల్లో భాగంగా హిళలకు ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు , ఇందిరమ్మ గృహలక్ష్మి పథకం కింద మహిళలకు 2,500 కల్పిస్తారని, మరియు ఉపాధి హామీ కూలీలకు 400రూపాయల వరకు పెంచుతారాని , ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తారాణి ఆయన ప్రజలకు వివరించారు. అందుకే మనమందరం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైస్ చైర్మన్ ఎస్టీసెల్, టౌన్ ఎస్ టి సెల్ చైర్మన్ రవి నాయక్, జిల్లా కోఆర్డినేటర్ రామచందర్ నాయక్, హనువాడ మండల చైర్మన్ శంకర్ నాయక్, టౌన్ వైస్ చైర్మన్ హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# పార్టీ విడచి వెళ్లిన వారు వారి స్వార్థం కోసం వెళ్లారు

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

నర్సాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లి కాంగ్రెస్ పార్టీలో కలిసిన వారందరూ పార్టీకి నష్టం చేకూర్చే వారేనని, స్వార్థం కోసం, మాత్రమే టిఆర్ఎస్ పార్టీని విడిచి వెళ్లారని, ప్రతి గ్రామం నుండి ఇద్దరు ముగ్గురు వెళ్లారని వారు పోతే పార్టీకి వచ్చే నష్టమేం లేదని టిఆర్ఎస్ పార్టీనీ విడిచి నిజమైన కార్యకర్తలు ఎవరు పార్టీని విడిచి వెళ్లలేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల రిత్య పార్టీలు మారేవారు చాలామంది ఉంటారు వారి అవసరాల కోసం రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని ఆమె తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని, పార్టీకి నష్టం కలిగించే పనులు చేయబోనని, కొంతమంది స్వలాభం కోసం పార్టీలు మారుస్తున్నారని అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆమె అన్నారు. ఈరోజు జరిగే పార్టీ విజయ సంకల్ప సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటారని, ఉమ్మడి మెదక్ జిల్లా రాష్ట్రంలో బిఆర్ఎస్కు వ్యతిరేకత వల్ల కొంత నష్టపోయిన మాట వాస్తవమేనని, ఎలక్షన్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిందని, రైతు బీమా ఇవ్వలేదు, రైతుకు రుణమాఫీ ఇప్పటివరకు ఇవ్వలేదని, ఆరు గ్యారంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని , రైతుల పంటలు ఒక పక్కన ఎండిపోతుంటే ఇప్పటివరకు కాంగ్రెస్ నాయకులు గానీ నియోజకవర్గ



ఇన్చార్జిలు గాని ఆ పక్కన వెళ్లి పంటలను చూసిన పాపాన పోలేరని, పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు 25000 ఇవ్వాలని, వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, దుర్గాప్ప సత్యం గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సదాశివపేట ఇఎస్ఐ డిస్పెన్సరీలో ఉద్యోగుల కొరత..!

**సదాశివపేట ఏప్రిల్ 16 జనం సాక్షి :**

సదాశివపేట సమీపంలో కొత్తగా పరిశ్రమల స్థాపన కారణంగా, ఐపి లు మరియు ఐఎఫ్ఎస్ జోడింపులు విపరీతంగా పెరిగాయని, సదాశివపేట ఇఎస్ఐ డిస్పెన్సరీలో సిబ్బంది తక్కువ సంఖ్యలో ఉన్నందున ప్రస్తుతం ఉన్న ఇఎస్ఐ డిస్పెన్సరీ సిబ్బంది రోగులకు సరిగా సేవలు ఇవ్వలేకపోతున్నారని, ఈ విషయాన్ని పరిశీలించి, సిబ్బంది పెంచాలని డిఓఐ ఎమ్‌డి ముషీరాబాద్ గారికి వినేతపత్రం వ్రాసి, ఈరోజు ఎమ్ఆర్ఎఫ్ యూనియన్ అధ్యక్షులు హుగ్గెల్లి రాములు ఆదేశాల మేరకు, యూనియన్ నాయకులు,సదాశివపేట ఇఎస్ఐ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జిమ్యాకి ఇవ్వడం జరిగింది.

# శాంతిభద్రతల పరిరక్షణకే కవాతు

## కృష్ణ ఎస్సై నవీద్

**కృష్ణ ఏప్రిల్ 16 జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో (ఐటి బిపి) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం అని ఎస్సై నవీద్ తెలిపారు. మంగళవారం కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన చేగుంట, ఐనాపూర్ గ్రామాల్లో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నవీద్ మాట్లాడుతూ...లోక్ సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మరియు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

